

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

25 ఫిబ్రవరి 2026 పేజీలు : 08

బుధవారం






## టీడీపీ పెద్దల ఆశీస్సులు..

రేపే మేయర్ ఎన్నిక

# దేవరకొండ సుజాతకే !

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

నగరపాలక సంస్థ కార్యాలయంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సమావేశం మందిరంలో ఈనెల 26వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించి మేయర్‌ని ఎన్నుకోనున్నారు. మేయర్ ఎన్నికలో మేయర్ అభ్యర్థిగా అధికార పార్టీకి చెందిన 53వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ సుజాతను మేయర్‌గా ఎన్నుకునే అవకాశం ఉందని సమాచారం. తొలిసారి కార్పొరేటర్‌గా గెలుపొందిన సుజాతకే మేయర్‌గా అయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నట్లు తెలిసింది. టిడిపి పెద్దల ఆశీస్సులు కూడా దేవరకొండ సుజాతకే ఉన్నట్లు తెలిసింది. అధికార పార్టీలో ఐదో డివిజన్ కార్పొరేటర్ ఓబిలి రవిచంద్ర ఉన్నప్పటికీ, ఎస్టి మహిళా కార్పొరేటర్ అయిన సుజాతనే మేయర్‌గా అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. నగరపాలక సంస్థ మేయర్‌గా ఉన్న పొట్లూరి స్రవంతి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 18వ తేదీ డిప్యూటీ మేయర్‌గా ఉన్నగా రూప్ కుమార్ యాదవ్‌ను ఇన్‌చార్జ్ మేయర్‌గా నియమించండం జరిగింది. దీంతో ఆయన ఇన్‌చార్జ్ మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. మేయర్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. దీంతో ఈనెల 26వ తేదీ నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మేయర్‌ను ఎన్నుకోనున్నారు. మేయర్ స్థానం ఎస్టి జనరల్ కేటాయించిన విషయం తెలిసిందే. అయితే అప్పట్లో నగర పాలక సంస్థ మేయర్‌గా ఎస్టీ మహిళ కార్పొరేటర్ అయిన స్రవంతిని మేయర్‌గా ఎన్నుకున్నారు. అనంతరం మేయర్ స్రవంతిపై అవిశ్వాసం పెట్టేందుకు టీడీపీ సిద్ధం కాదా మేయర్ ముందుగానే రాజీనామా చేయడం జరిగింది. ఆ స్థానంలో ఈనెల 26వ తేదీ కొత్త మేయర్‌ను ఎన్నుకోనున్నారు. ఎన్నికల అధికారిగా జాయింట్ కలెక్టర్‌ను అధికారులు నియమించారు. అయితే నగరపాలక సంస్థలో అధికార పార్టీ సభ్యులు ఎక్కువగా ఉండడం, ఎక్స్ అఫీషియే ఓటింగ్‌తో కూడా వారి బలమే ఎక్కువ ఉండడంతో, 53వ డివిజన్‌కు చెందిన దేవరకొండ సుజాతను మేయర్‌గా ఎన్నుకునే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని సమాచారం.

జనగణన సర్వే ..

# అప్రమత్తతో నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

సాదారణ కోవిడ్, కుటుంబం వంటి సర్వేల కన్నా జన గణన-2027 సర్వే రాజ్యంగా బద్ధమైనదని, దానిని క్రమ పద్ధతి లో, అప్రమత్తతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్, ప్రిన్సి పల్ సెన్సస్ ఆఫీసర్ హిమాన్షు శుక్లా అన్నారు. మంగళవారం స్థానిక హర నాథపురంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాలులో 24/02/2026 నుండి 26/02/2026 వరకు జిల్లా అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. మూడు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులలో అందరూ శ్రద్దగా జన గణన ప్రక్రియపై అవగాహన పొందాలన్నారు. జనగణన-2027 ముఖ్యంగా రెండు పేజ్‌లలో నిర్వహించడం జరుగుతుందని, తోలి విడతలో హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ ఉంటుందని, రెండవ విడతగా జనగణన ఉంటుందన్నారు. ప్రతి 10 ఎళ్లకు ఒకసారి గణన జరుగుతుందని,

-మిగతా 2లో

## ఖాళీ స్థలాల్లో హెచ్చరిక బోర్డులు

# ఏర్పాటు చేయండి : కమిషనర్



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా రెవిన్యూ సిబ్బందితో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ పరిధిలో ఇప్పటివరకు 50శాతం పైబడి రెవిన్యూ వసూళ్లు జరిపిన సచివాలయ పరిపాలన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇంకా నెల రోజులు మాత్రమే గడువు ఉందని గడువు ముగిసే నాటికి 100 శాతం లక్ష్యాల కొరకు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని సూచించారు. అలాగే నగరంలో ఇంకా టాక్స్ పరిధిలోకి రాని ఇళ్ళు, కమర్షియల్ భవనాలు, ఖాళీ స్థలములు గుర్తించి వెంటనే టాక్స్ పరిధిలోకి తీసుకురావాలని, పర్యవేక్షణలో టాక్స్ పరిధిలోకి రాని భవనాలు గుర్తించిన ఎడల సిబ్బందిపై తగు చర్యలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అలాగే గుర్తించిన ఖాళీ స్థలముల నందు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వాటికి జియో టాగింగ్ ద్వారా అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిపిఆర్ఓ వాసు బాబు, రెవిన్యూ ఆఫీసర్లు సమద్, శ్రీనివాసులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పశు వైద్యశాలలు ఆధునికరించి

# పాడి రైతులను ఆదుకోండి

- గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం, పాడి పరిశ్రమ రెండు కళ్ళు లాంటివి
- శిధిలావస్థలో ఉన్న వెటర్నరీ హాస్పిటల్స్ ఆధునికరించి మూగ జీవాలను ఆదుకోండి
- ఆధునిక వైద్య పరికరాలు, వెటర్నరీ డాక్టర్లు, సిబ్బంది నియామకాలు చేపట్టండి
- 24 గంటల ఎమర్జెన్సీ మొబైల్ వెటర్నరీ యూనిట్ ఏర్పాటు చేయండి
- శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

వ్యవసాయం తర్వాత లక్షలాది రైతు కుటుంబాలకు స్థిరమైన రోజువారీ ఆదాయం అందించే పాడి రంగాన్ని బలోపేతం చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. శాసన సభ సమావేశాల సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం, పాడి పరిశ్రమ రెండు కళ్ళుగా అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక పాడి రైతులకు అండగా నిలుస్తూ నియోజకవర్గ పరిధిలో 235 క్యాటిల్ షెడ్స్ మంజూరు కాగా అందులో 1504 నిర్మాణాలు పూర్తి కాగా మరో 81 నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కోవూరు నియోజకవర్గ పరిధిలో కొడవలూరు, చౌకిచెర్ల, మినగల్లు మరియు మైపాడు గ్రామాల్లో ఉన్న పశువైద్యశాలల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని ఆ భవనాలు ఏ క్షణాన కూలిపోతాయో తెలియని పరిస్థితిలో వున్నాయన్నారు. వర్షాకాలం వస్తే పైకప్పుల నుంచి నీరు కారి మెడిసిన్స్, రికార్డులు, పరికరాలు అన్నీ తడిసి ముద్దవుతున్నాయని అక్కడ పని చేసే వైద్యులు, సిబ్బంది తమ ప్రాణాలను పణంగా పెట్టుకుని విధులు నిర్వహిస్తున్నారని పశు వైద్యశాలల దుస్థితిని ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఉన్న అరా కొరా పశువైద్యశాలల్లో మౌలిక సదుపాయాలు సిబ్బంది

-మిగతా 2లో

# లైబ్రేరియన్‌లేని ఆత్మకూరు గ్రంధాలయం

● 15సంవత్సరాలుగా ఇన్‌చార్జ్‌తోనే ● నూతన చైర్మెన్ శ్రద్ధ చూపాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని జిల్లా గ్రంధాలయసంస్థ శాఖా గ్రంధాలయం ఒకటి న్నర దశాబ్దకాలంగా లైబ్రేరియన్ లేకుం డానే ఇన్‌చార్జ్‌తోనే కొనసాగిస్తున్నారు. ఇటీవల నూతన జిల్లా గ్రంధాలయచైర్‌పర్సన్‌గా నియమి తులై బాధ్యతలు స్వీకరించిన ఆత్మకూరు నియో జకవర్గానికి చెందిన మేకపాటి శాంతకుమారి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతు న్నారు. అనాదిగా లైబ్రేరియన్ లేని విష యాన్ని ఆమె పరిశీలించి తగు చర్యలు తీసు కోవాలని కోరుతున్నారు. 2009లో ఇక్కడ లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న ఏ.గోవిందరెడ్డి రిటైర్ అయ్యారు. నాటినుండి ఓంకారం శ్రీనివాసరాజు అనే లైబ్రేరి యన్ మర్రిపాడు, సంగం, ఏఎస్ పేటల్లో రెగ్యు లర్ లైబ్రేరియన్‌గా, ఆత్మకూరు గ్రంధాలయ ఇన్ చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. రెవిన్యూ డివిజన్ కేంద్రం, నియోజకవర్గకేంద్రం, వివిద శాఖల డివిజన్‌కేంద్రంగా, మండల కేంద్రంగా కొనసాగుతున్న ఆత్మకూరులో గ్రంధా లయానికి గ్రంధబాంధాగారి లేకపోవడం ప్రభు త్వాల నిర్లక్ష్యానికి నిలువెత్తుసాక్ష్యంగా ఉంది. దశాబ్దాల తరబడి ఆత్మకూరు గ్రంధాలయానికి స్వంత భవనం లేకుండా అద్దెభవనం కొనసా



గుతుండగా నాలుగేళ్ళక్రితం స్థానిక ఇందిరా గాంధీ మహిళా మండలి భవనాన్ని ఆభవ నిర్వా హకులు గ్రంధాల యానికి అప్పగించారు. అయితే లైబ్రేరియన్ మాత్రం ఇన్‌చార్జ్‌గా శ్రీని వాసరాజును కొనసాగి స్తున్నారు. శ్రీనివాసరాజు విధుల నిర్వహణలో అత్యంత చిత్తశుద్ధిగా వ్యవహరిస్తుంటారు. కానీ ఆయనను ఆత్మకూ రుకు బదిలీచేయాలని పలువురు కోరుతుండగా ఆత్మకూరు గ్రంధాలయం బి క్యాటగిరిలో ఉందంటున్నారు. డివిజన్‌కేంద్రంగా అనేక కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రవేటుపరంగా దాదాపు 30 విద్యాసంస్థలు, అదీగాక ఇంజ నీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ, గురుకుల తదితర ప్రత్యేక విద్యాసంస్థలుండగా ఆత్మకూరు గ్రంధా లయాన్ని ఏ క్యాటగిరిగా మార్చకపోవడం విశేషం. అదీగాక ఆత్మకూరు గ్రంధాలయంలో వేలకొద్ది అన్ని రకాలు పుస్తకాలున్నాయి. అన్ని వర్గాలకు అవసరమైన అన్ని పుస్తకాలున్నాయి. జిల్లాలో దాదాపు 50శాతం లైబ్రేరియన్ పోస్టు లు ఖాళీగానే ఉన్నాయని చెబుతున్నారు. ఇప్పటి కైనా అటు ప్రభుత్వం, ఇటు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్, ఇతర ప్రజాప్రతినిధులు దృష్టి సారించి ఆత్మకూరు గ్రంధాలయాన్ని ఏగ్రేడ్‌గా మార్చాలని, రెగ్యులర్ లైబ్రేరియన్‌ను నియమిం చేలా చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

## జనగణన సర్వే అప్రమత్తతో నిర్వహించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

2011 తరువాత ఇప్పుడు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సర్వీసులో చేరేటప్పుడు ఎన్నికలు, వీఐపీ పర్యటనలలో విధులు నిర్వహించాలని ఉంటుందని తెలిపారు. 2011 జరిగిన జన గణన సమయంలో తానూ ప్రయివేటు ఉద్యోగంలో ఉన్నానన్నారు. తానూ తొలిసారి జనగణనలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. జనగణన వల్ల ప్రభుత్వ స్కీములు అందవనే అపోహ ప్రజలలో ఉందని, ఇది కేవలం జనగణన మాత్రమె అని, దీని వల్ల ప్రభుత్వ పథకాలు ఆనందవనే ఆపొహ అవసం లేదన్నారు. జన గణన నిర్వహించడం ద్వారా కొత్త గ్రామాలు, కొత్త మునిసిపాలిటీలు ఏర్పడతాయన్నారు. ఇది వ్యక్తీ గతం కాదని తెలిపారు. జనగణన ప్రక్రియను సమర్దవంతంగా అన్ని శాఖల సమన్వయ సహకారం తో, జాగురూకతో నిర్వహించాలని తెలిపారు. ఇది చాల ముఖ్యమైన పాలసి అని తెలిపారు. దీని ద్వారా అభివృద్ధికి బాటలు ఏర్పడతాయని అన్నారు. నెల్లూరు జిల్లా అన్ని రంగాలలో 5వ స్థానంలో ఉన్నదని, జనగణనలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలని పిలుపునిచ్చారు. శిక్షణకు హాజరు కాని అధికారులకు శిక్షణ వివరాలను తెలియ చేయాలన్నారు. ఈ కార్యక్రమలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవిన్యూ అధికారి విజయ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. తొలుత జనగణన సహాయ సంచాలకులు శ్రీనివాస రావు జనగణన-2027పై విపులంగా వివరించారు.

## పశు వైద్యశాలలు ఆధునికరించి

# పాడి రైతులను ఆదుకోండి

*(మొదటి పేజీ తరువాయి)*


కొరత వేధిస్తున్నాయని పశువులు జబ్బును పడితే ఒక్కోసారి ప్రైవేట్ వైద్యులను ఆశ్రయించాల్సి వస్తుందని అత్యవసర పరిస్థితుల్లో నెల్లూరుకు తరలించే లోపు మూగజీవాలు మరణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు లేని సందర్భాల్లో కేవలం ఒక ఆవు, ఒక గేదె మీదే ఎన్నో కుటుంబాల జీవనం ఆధారపడి ఉందన్న సన్న కారు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కోవూరు నియోజకవర్గంలోని పశు వైద్యశాలలకు కొత్త భవనాల నిర్మాణానికి తక్షణ నిధుల మంజూరు చేయడంతో పాటు అవసరమైన వైద్య పరికరాల సమీకరణ, వెటర్నరీ డాక్టర్లు, సిబ్బంది నియామకాలు చేపట్టాలని అన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కోవూరు నియోజకవర్గంలో 24 గంటలు పశు వైద్య సేవలు అందించేందుకు ఎమర్జెన్సీ మొబైల్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## మహిమలూరులో నులిపురుగుల నివారణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మహిమలూరులో అదే గ్రామంలోని ప్రాధమికారోగ్యకేంద్రం వైద్యాధికారులు డాక్టర్ దేవానంద్, డాక్టర్ స్వప్నల ఆధ్వర్యంలో మంగళవారం నులిపురుగల నివారణా కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఆల్‌బెండాజోల్ మాత్రలను మ్రింగించారు. ఈనెల17వతేదీ జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా మండలంలోని అర్హులైనవారందరికి ఆల్‌బెండాజోల్ మాత్రలు వేశారు. ఆరోజు మాత్రలు వేసుకోనివారిని గుర్తించి మంగళవారం మ్రింగించారు. నులిపురుగల వలన కలిగెడి ఇబ్బందులు గురించి వివరించారు. పిల్లలకు వ్యక్తిగత, పరిసరాల పరిశు భ్రత, చేతులను శుభ్రం చేసుకోవడం గురించి వైద్యాధికారులు దేవానంద్, స్వప్నారెడ్డిలు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇస్మాయిల్, హెల్త్‌సూపర్‌వైజర్ సైదా, హెల్త్‌అసిస్టెంట్ జిలానిబాషా, ఏఎన్‌ఎం శంషాద్ తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి వారి వీధిలో నగలు నగదు వెండి చోరీ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో పుచ్చలపల్లి వారి వీధిలో మూడో వార్డులో పేరూ రు రమేష్ తను భార్య ప్రతిరోజు మాదిరిగానే కింద షాపుకు తాళా లు వేసి పైన వారు నిద్రించే వారు పేరూరి రమేష్‌కి పెరాల సిస్, తెల్లవారుజామున ప్రతి రోజు నాలుగున్నర నుంచి ఐదు గంటల లోపల పేరూరి రమేష్ భార్య కిందకు రావడంతో షాపు తాళాలు పగలగొట్టి ఉండడం ఇంటి లోపల వస్తువులు పడి ఉండడం చూసి చుట్టు పక్కల వారు వచ్చి చూడడంతో పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఒకటో పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఫిరోజ్ తన సిబ్బందితో కలిసి వచ్చి క్షుణ్ణంగా చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం క్రూస్ టీం పిలిపించ డానికి ప్రయత్నాలు చేశారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ చోరీలో 20 సవర్ల బంగారం, వెండి, 50వేల నగదును చోరీ జరిగినట్లు పేరూరు రమేష్ కుటుంబ సభ్యులు తెలిపారు.

## పంచాయతీలకు తోపుడు బండ్లు, డస్ట్ బిన్లు పంపిణీ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏఏ ఎన్.మురళీకృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద ఐదు గ్రామపంచాయతీలకు చెత్తను తరలించినందుకు గాను 12 తోపుడు బండ్లను 48 డస్ట్ బిన్‌లను, సైదాపురంకి ఒక తోపుడు బండి, కృష్ణారెడ్డిపల్లికి 2తోపుడు బండ్లు, గిద్దలూరు కి మూడు తోపుడు బండ్లు, గులించేర్లకి మూడు తోపుడు బండ్లు, జోగుపల్లికి మూడు తోపుడు బండ్లు, వీటితోపాటు చెత్తను వేరు చేసేందుకు ఈ పంచాయతీలకు కేటాయించా రు. ఈ కార్యక్రమంలో మండల సిబ్బంది ఏఓ ఎన్.శ్రీనివాసులు, జి.ఎస్.డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, గిద్దలూరు పంచాయతీ కార్యదర్శి వై శ్రీనివాసులు, భాను తదితరులు పాల్గొన్నారు

## కాకాణిని సన్మానించిన జీవి బృందం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో సోమవారం ఆర్ ఎస్ఆర్ కళ్యాణ మండపంలో కావలి నియోజకవర్గం వైఎస్ ఆర్సిపి విస్తృతస్థాయి సమా వేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజ కవర్గ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని కావలి వైసిపి నాయకులు (జీవి) గుర్రం వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరిం చి ఘనంగా సన్మానించారు. కార్యకర్తల సమావేశం భారీ సంఖ్యలో హాజరై గర్జించిన సింహముల జరిగినందుకు కార్యకర్తలకు నాయకులకు హాజరైన అభిమానులకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం : ఎస్ఐ జిలాని




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రక్తదానం ప్రాణదానంతో సమానమని, యువత, విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ఆత్మకూరు ఎస్ఐ షేక్ జిలాని పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాల బ్లడ్‌బ్యాంక్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పలువురు పోలీస్ సిబ్బంది, యువత, విద్యార్థులు ఈసందర్భంగా రక్తదానం చేశారు. ఎస్ఐ జిలానీ మాట్లాడుతూ రక్తదానం చేస్తే ఎందరికో ప్రాణదానమవుతుందని, ఎందరో క్షతగాత్రులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారు, క్షతగాత్రులుగా ఉన్నవారికోసం తాము మెగా రక్తదానం శిబిరాన్ని నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. రక్తదానంపట్ల ఎవరూ అపోహచెందరాదని, అవకాశం ఉన్నన్నిదపాలు రక్తదానం చేయాలని ఆయన యువతకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ఎస్.సాయిప్రసాద్, జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపర్నెంట్ డాక్టర్ శేషారత్నం, వైద్యాధికారులు డాక్టర్ ప్రణయ్, డాక్టర్ దత్తాత్రేయ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర వృత్తిదారుల జిల్లా కమిటీ సమావేశం

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం లోని పూలే బొమ్మ ప్రాంతంలో ఉన్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయం నందు మంగళవారం కోటకొండ వెంకటేష్ అధ్యక్షతన ఏపీ వడ్డెర వృత్తిదారుల జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజి దయాకర్ మాట్లాడుతూ.. వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27న మంగళగిరి టౌన్ ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బొమ్మ వద్ద న్యాయబద్ధమైన డిమాండ్లు సాధన కొరకు చేపడుతున్న మహా ధర్నాను రాష్ట్ర నలుమూలల నుండి అధిక సంఖ్యలో వడ్డెర వృత్తిదారులు.. కుల బాంధవులు స్వచ్ఛందంగా తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్న ప్పటికీ.. ఇంత వరకు ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వడ్డెర్లపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, దౌర్జన్యాలు దాడులను అరికట్టడానికికి సామాజిక రక్షణ చట్టం తెచ్చి చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్వారీలు, మైన్లలో 15శాతం రిజర్వేషన్ కల్పించే దిశగా మంత్రిమండలిలో చర్చించి జీవో తీసుకు వస్తామని 5 నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పత్రికాముఖంగా ప్రకటన చేసినప్పటికి ఇంతవరకు జీవో విడుదల కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జీవో విడుదల చేయాలని.. క్వారీలు, గుట్టలు, మైనింగ్ గనులలో 50శాతం రిజర్వేషన్ హక్కును కల్పించి వాటి నిర్వహణ కొరకు ఆర్థిక సహాయం చేయాలని, ఆదరణ పథకం-3 జీవోను తెచ్చి 90 శాతం సబ్సిడీతో జెసిబిలు, డ్రిల్లింగ్ మిషన్, క్రషింగ్ మిషన్లు లాంటి అధునాతనమైన యంత్రాలు, పనిముట్లు ఇవ్వాలని, 50 సంవత్సరాలు పైబడిన వడ్డెర స్త్రీ.. పురుషులు అందరికి వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కుల




గణన జరిపి జనాభా దామాషా ప్రకారం వడ్డెర్లకు విద్య, ఉద్యోగం, రాజ్యాంగ పదవులలో ప్రభుత్వాలు రిజర్వేషన్ కల్పించాలన్నారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు కోటకొండ వెంకటేష్ మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా, చిల్లకూరు మండలం బూధనం గ్రామానికి చెందిన చిట్టమూరు జగదీశ్వర్ రెడ్డి, చిల్లకూరు మండలం, కృష్ణాపురం గ్రామంలో నివాసం ఉంటున్న వడ్డెర వృత్తిదారుల కుటుంబానికి చెందిన మల్లి జ్యోతిని ప్రేమ పేరుతో నమ్మించి మోసం చేశాడని, గత 80 రోజుల నుండి జగదీశ్వర్ రెడ్డి ఇంటి వద్ద 'దీక్ష' చేస్తున్న బాధితురాలికి న్యాయం చేయాలని, జగదీశ్వర్‌రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో ప్రధాన కూడళ్ళలో మొదటితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. డిమాండ్ల సాధన కొరకు వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న మహా ధర్నాలో వడ్డెరలు, వృత్తిదారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసినారు. ఈ సమావేశంలో సంఘం కోశాధికారి మల్లి నాగార్జున, జిల్లా గౌరవ అధ్యక్షుడు బెల్లంకొండ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

● జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి




**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు 'మేరా యువ భారత్' (మై భారత్), కావలికి చెందిన 'ది పూర్ పీపుల్ వాలంటీర్ ఆర్గనైజేషన్' సంయుక్త ఆధ్వర్యంలో కావలి పట్టణంలో 'యువ మండల్ వికాస్ అభియాన్' కార్యక్రమం మంగళవారం అత్యంత ఉత్సాహంగా జరిగింది. యువతలో సామాజిక స్పృహ పెంపొందించడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్రరెడ్డి మాట్లాడుతూ.. యువత కేవలం చదువుకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. 'మేరా యువ భారత్' వేదిక ద్వారా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. నాగేశ్వర రావు (సెట్నెల్ సిఈఓ) మాట్లాడుతూ.. యువతకు ఉన్న ఉపాధి అవకాశాలు, ప్రభుత్వం కల్పిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం శ్రీనివాసులు (మేనేజర్) మాట్లాడుతూ.. యువజన సంఘాల బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. చిన్న (ఎన్‌జీఓ ప్రతినిధి, ది పూర్ పీపుల్ వాలంటీర్ ఆర్గనైజేషన్) మాట్లాడుతూ.. సేవా దృక్పథంతో పనిచేసే యువతకు తమ సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ ప్రతినిధులు, వివిధ యువజన సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సేవకులు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికార పార్టీ నాయకులకు వైసీపీ నేతలు మాస్ వార్నింగ్

**మనుబోలు, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైకాపాఅధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి పై బురద జల్లే మాటలు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని మనుబోలు మండల వైకాపా కన్వీనర్ బొమ్మి రెడ్డి హరగోపాల్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. స్థానిక పడమటి వీధి మాజీ జెడ్పిటిసి దాసరి భాస్కర్ గౌడ్ నివాసం ముందు ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో ఆయన మంగళవారం ఉదయం పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. మా నాయకుడు ఇంటికి వెళ్లి ముట్టడి చేస్తామని తెలుగు యువత నాయకుడు సవాల్ విసిరాడని రండి చూసుకుందాం అంటూ మీ సంగతో మా సంగతో తేల్చుకుందామని హరగోపాల్ రెడ్డి ప్రతి సవాలు విసిరాడు ముఖ్యమంత్రి స్థాయి నుండి కార్యకర్త స్థాయి వరకు దిగజారి టిడిపి అధికార నాయకులు మాట్లాడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని హితవు చెప్పారు. మనుబోలు 10 లక్షల రూపాయలు వర్క్ చేస్తే బిల్లు రాలేదని టిడిపి నాయకుడు చెప్పాడని మేము ఐదు సంవత్సరాలు వర్క్ చేస్తే కోర్టుకు వెళ్లి తెచ్చుకున్నామని 40 లక్షల పనులు చేయకుండా బిల్ చేసుకున్నామని ఆరోపణలను హరగోపాల్ రెడ్డి ఖండించారు. ఎఫ్డిఆర్ ఎన్‌ఆర్‌జీసీ జిల్లా పరిషత్తు మండల పరిషత్తు పనులు ఎవరు తిన్నారు అలా చేస్తే మా నాయకుడు ఒప్పుకోరని మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని హరపాల్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. మనుబోలుఉప సర్పంచ్ వైకాపా యువ నేత కడివేటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. అరిగిపోయిన గ్రామపౌండ్ రికార్డు లాగామా నాయకుడు గోవర్ధన్ రెడ్డిగురించి మాట్లాడడం కాకుండా మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఏం చేశారో చెప్పాలని సవాలు విసిరారు ఒక కొత్త పెన్షన్ గాని ఒక ఇల్లు గాని ఒక స్థలం గాని ఇచ్చారా అని చంద్ర ప్రశ్నించారు. మా ఐదేళ్ల ప్రభుత్వంలో ఏ ఊరిలోకి వెళ్లిన ఏ వీధిలోకి వెళ్ళినా కనిపించే సిమెంట్ రోడ్లు జగనన్న ఇల్లు అభివృద్ధి చిహ్నాలు అని చెప్పారు మీరు ప్రజల్లోకి వెళ్లి తమ ధైర్యం ఉందా మీరు చేసిన అభివృద్ధి పనులు చెప్పుకోగలరా చూపించగలరా అని చంద్రా నిలదీశారు. మీరు చిల్లర రాజకీయాలు చిల్లర చేష్టలు మానుకోవాలని చంద్రహితవు చెప్పారు. పోలీసులు అడ్డం పెట్టుకొని అధికారం జులుము చూపడం కాదన్నారు. వచ్చే 29 ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని జోష్యం చెప్పారు. నిత్యం గోవర్ధన్ రెడ్డి జపం తప్ప మీ నోటి నుండి వేరే మాట రావడం లేదని గోవర్ధన్ రెడ్డి రాముడు లాంటి వాడిని చంద్ర కితాబు నిచ్చారు మా నాయకుడు జోలికి వస్తే తస్మాత్ జాగ్రత్త అని చంద్ర వార్నింగ్ ఇచ్చారు. ఇదే ప్రెస్ మీట్ లో మాజీ జడ్పిటిసి దాసరి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ సర్వేపల్లి తెలుగు యువత అధ్యక్షులు రాజా గౌడ్ మాట్లాడిన తీరు బాగాలేదని మండిపడ్డారు రాజా ఓజిలి మండలం వెంకటరెడ్డి పాలెం గ్రామంలో రాజా గౌడ్ తండ్రిని చెట్టు కట్టేస్తే గూడూరు నుండి పెద్దలు వెళ్లి విడిపించుకొచ్చారని అక్కడి నుంచి ఇక్కడికి వచ్చి మా గోవర్ధన్ రెడ్డి అనే స్థాయా.. నీదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా నేత మాజీ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి ఇల్లు ముట్టడి చేస్తానని శబదాలు పలుకుతున్నావు నీకు అంతా సీను లేదని నీకోసమే ఈ ప్రెస్ మీట్ నిన్ను టార్గెట్ అని గౌడ్ చెప్పారు. కాకాని గోవర్ధన్ రెడ్డి అజాతశత్రువు అనే అలుపెరుగని యోధుడని జగన్ తర్వాత జగన్ అంతటివాడని గోవర్ధన్ రెడ్డి పొగుడుతూ రాజా గౌడ్ పై దుమ్మెత్తి పోశారు. ఇల్లు ముట్టడి చేస్తే ఇక్కడ ఎవరు చూస్తూ ఊరుకోరని నిన్ను కాపాడడానికి మనుషులు ఎవరు ఉండరని ఈరోజు నీకోసమే ఈ ప్రెస్ మీట్ పెట్టామని నీ అంత చూస్తామని దాసరి భాస్కర్ గౌడ్ తన ప్రెస్ మీట్‌లో ఊగిపోయారు చంద్రమోహన్ రెడ్డిని చూసుకుని రాజా గౌడ్ అవా కులు చవాకులు పెలుతున్నాడని ఇక్కడ గౌడ్ కమ్యూనిటీ అంతా కలిసిమెలిసి అందరితో రైతులతో కలిసి మెలిసి ఉంటామని నీలాంటి వల్ల రైతులకు వ్యతిరేకమై కల్లు గీసుకునేందుకు చెట్టు కూడా ఇవ్వడం మానేశారని రాజా గౌడ్ మండల వెంకటరెడ్డి పాలెం ముఖం చల్లగా మనుబోలు కొచ్చి విద్వేషం రెచ్చగొడుతున్నాడని ఆరోపించారు. ఇలా మాట్లాడవద్దని హితవు చెప్పారు. వైకాపా ప్రభుత్వంలో ఒక లక్ష ఇరవైఎనిమిది వేల రూపాయలు రాజా గౌడ్ కుటుంబం లబ్ధి పొందిందని



మా నాయకుడు గోవర్ధన్ రెడ్డి అనుకొని ఉంటే నీకు ఆ డబ్బులు వచ్చేవానే వైకాపా యువ నేత దాసరి మహేంద్ర వర్మ ప్రశ్నించారు. వైయస్సార్ చేయూత అమ్మ ఒడి వంటి పథకాలు ద్వారా మీ కుటుంబానికి లబ్ధి జరిగిందని విశ్వాసం లేకుండా స్థాయి మరిచి మా నాయకుడిని విమర్శించడం తగదని అన్నారు. జట్ల కొండూరుఉప సర్పంచ్ ఆవుల తులసిరామ్ యాదవ్ మాట్లాడుతూ కాగితాల పూరు గ్రామానికి లిఫ్ట్ ద్వారా సాగునీరు పంపిణీ చేసే ప్రయత్నాన్ని రైతులతో కలిసి పొట్టేలు కాలువ వద్ద మా నాయకుడు గోవర్ధన్ రెడ్డి వచ్చాడని చెప్పారు.వై. కా. పా ప్రభుత్వంలో ఎప్పుడైనా సాగునీరు ఎద్దడి రావడం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్లు ఇచ్చిన సందర్భాలు లేవని తులసి చెప్పారు. కేవలం లిఫ్ట్ పేరుతో బిల్లులు దండుకోవడానికి పన్నాగం పన్నారని తులసి ఆరోపించారు. తెలుగు గంగ జలాశయంలో కండ్లేరు ద్వారా చెరువులకు నీళ్లు ఇవ్వలేక చేతకాక లిఫ్ట్ పేరుతో డ్రామాలాడుతున్నారని తులసి మండిపడ్డారు. అరించి పైపు లో మోటర్తో ఎంతకాలం నీళ్ళు లిఫ్ట్ చేసి నాలుగు చెరువుల కింద పంటలు కాపాడుతారనినిల డీశారు సిగ్గు,చరం ఉండాలని చీరలు కట్టుకొని కూర్చొమని తులసిఅగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు గంగ జలాశయం ద్వారా నీళ్లు ఇచ్చి కాగితాలపూరు ఇవ్వాల్సింది పోయి కనుపూరు కాలువ ఆయకట్టు నుండి నీళ్లు ఇవ్వడమేమిటిని తులసి ప్రశ్నించారు. రాజా గౌడు నీ స్థాయి మరిచి మా నాయకుడిని మాట్లాడుతున్నావు జాగ్రత్తగా ఉండమని హెచ్చరించారు. కోసూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ మా నేత కాకాని గోవర్ధన్ రెడ్డిని అనే స్థాయి నీది కాదని నీ సంగతేందో మేము చూసుకుంటామని హెచ్చరించారు. వచ్చేది 2029 సంవత్సరంలో వైకాపా ప్రభుత్వమే అప్పుడు మీ సంగతి తేలుస్తామని బీసీ నేత వైకాపా నాయకుడు చల్ల నవకోటి మాస్ వార్నింగ్ ఇచ్చారు అప్పుడు మిమ్మల్ని ఎవరు కాపాడుతారో చూస్తామని చెప్పారు. పరిమళశివ రామ్ మాట్లాడుతూ కోదండరాంపురం నడిరోడ్డులో అడ్డంగా ఎన్టీఆర్ బొమ్మ పెట్టారని విమర్శించారు. రాజాగౌడ్, సాని వెంకటరమణయ్యను ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఎలాంటి చర్యలు మానుకోవాలని అన్నారు. హైకోర్టు ఆర్ అండ్ బిని ఈ నేతలు దిక్కరించి ప్రజల దగ్గర విమర్శలు పాలు అయ్యారని శివరామన్నారు. కాకాని గోవర్ధన్ రెడ్డి ఇల్లు ముట్టడి చేస్తే చూస్తూ ఊరుకోమని ఇక్కడ ఉండేదంతా యువ రక్తం అని శివరాం అన్నారు. అందరూ మిమ్మల్ని అసహ్యించుకుంటున్నారని తాము ఎన్టీఆర్ బొమ్మ పెట్టడానికి వ్యతిరేకం కాదని అన్నారు. ఈ సమావేశంలో మన బోల్డ్ టౌన్ అధ్యక్షులు ముంగర రవీందర్ రెడ్డి. గిద్దంటి రమణయ్య. కొమ్మలపూడి సర్పంచ్ బందెల వేణు, యనమల అంకయ్య, ఓలిపి శ్రీనివాసులు ఉచ్చూరు కమలాకర్ రెడ్డి, గుర్రం ప్రభాకర్, పూండ్ల రవి, నిరంజన్, పెంచలయ్య, సప్పరం శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి కరంటోళ్ళజన బాట

## జిల్లా డిస్కం నోడల్ అధికారి చక్రపాణి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కరంటోళ్ళ జన బాట కార్యక్రమం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఏపీ ఎస్పీడీసీఎల్ జిల్లా డిస్కం నోడల్ అధికారి చక్రపాణి తెలిపారు. మంగళవారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఏకిస్తీపురం గ్రామంలో కరంటోళ్ళ జన బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ఈ రాఘవేంద్రంతో కలిసి గ్రామంలో తిరిగి అక్కడ వినియోగదారులతో సమావేశమయ్యారు విద్యుత్ శాఖ నుంచి సరైన సేవలు అందుతున్నాయా? ఫోన్ చేస్తే ట్రాన్స్‌కో సిబ్బంది స్పందిస్తున్నారా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఇప్పటివరకు తమ గ్రామానికి వచ్చి ప్రత్యక్షంగా సమస్యలు తెలుసుకున్న కార్యక్రమం జరగలేదని ప్రస్తుతం ఉన్నతాధికారులు రావడంతో తమ గ్రామంలోని విద్యుత్ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కరంటోళ్ళ జన బాట కార్యక్రమం పేదల కోసమే రూపొందించినట్లు ఉందని తెలియచేశారు. అలాగే అదనపు విద్యుత్ స్తంభాల అవసరమని నోడల్ అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన గ్రామంలో వచ్చిన ఫిర్యాదులను కరంటోళ్ళజనబాట యాప్‌లో నమోదు చేయాలని ట్రాన్స్కో ఏ ఈనిఆదేశించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ప్రభుత్వం 200 యూనిట్ల వరకు సబ్సిడీ అందిస్తున్నట్లు తెలియజేశారు సూర్య ఘర్ పథకం ద్వారా విద్యుత్తు ప్లాంటును వినియోగించుకోవడం ప్రయోజనకరమైన సూచించారు ముఖ్యంగా మారుమూల గ్రామాలు ఎస్సీ, ఎస్టీ కాలనీలో విద్యుత్ సేవల స్థితిని ప్రత్యక్షంగా తెలుసుకుని వినియోగదారులు సంతృప్తిగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా సమస్యలు అన్నిటిని గుర్తించి ఒకేసారి విద్యుత్ సరఫరాను నిలిపివేయకుండా తక్కువ అంతరాయం కలిగే విధంగా ముందస్తు ప్రణాళికతో సమయస్ఫూర్తిగా సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు వ్యవసాయ నూతన విద్యుత్ సర్వీసులను యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేయాలని సూర్య ఘర్ పథకంపై నాన్ ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అవగాహన కల్పించాలని కరంటోళ్ళ జనబాట కార్యక్రమంలో ఈ పథకం గురించి వివరించాలని అలాగే అధికారులు ఈ కార్యక్రమానికి ఏ గ్రామానికి వెళ్తున్నారో ముందు రోజుగా ఆ గ్రామంలో ప్రజలకు సమాచారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.భానునాయక్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునీంద్ర కృష్ణమోహన్ అసిస్టెంట్ ఇంజనీర్ నాగూర్ వలి, ప్రతిమ ఇంజనీరింగ్ వర్క్స్ సిబ్బంది, ఆ గ్రామవాసులు తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెంలోని సిద్ధార్థ కళాశాలలో ఈనెల 27న జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ జిల్లా అధికారి అబ్దుల్ ఖయ్యూం పేర్కొన్నారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళితో కలిసి మంగళవారం జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని సిద్ధార్థ కళాశాలలో ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని తమ మునిసిపాలిటీ పరిధిలో ఈ మెగా జాబ్ మేళానిర్వహించడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 13 కంపెనీలు 1065 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివకుమార్ రెడ్డి, శివరామ కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, ఎంవి శేషయ్య, తాళ్ల స్వామి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

## ఆర్డిఓ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ వర్కర్ల సమస్యలను దీర్ఘకాలంగా పరిష్కరించుకపోవడం వలన రాష్ట్ర కమిటీ పిలుపులు పిలుపులో భాగంగా మంగళవారం అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలంటూ కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద రిలే నిరాహార అధ్యక్షులు నిర్వహించారు. ఈ దీక్షకు సిఐటియు జిల్లా అధ్యక్షురాలు షేక్. రెహనా బేగం పాల్గొని ఈ దీక్షను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఐసిడిఎస్ ఏర్పడి ఇప్పటికి 50 సంవత్సరాలు పూర్తయిన కూడా అంగన్వాడీలను స్కీం వర్కర్లు గానే కొనసాగించడం చాలా దురదృష్టకరమని, వారిని ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారదులుగా పనిచేస్తున్న వీరి సేవలు గర్భవతులకు, తల్లి పిల్లలకు, ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని నిత్యము పిల్లల సంరక్షణతో వారి బాగోగులు చూస్తూ పనులు చేస్తూ ఉన్నారని అటువంటి వారిని అంగన్వాడీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు 26వేల రూపాయలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా పర్మినెంట్ ఉద్యోగులుగా వీరిని గుర్తించాలని కోరారు. వీరి సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహించుకొని మార్చి రెండవ తేదీన విజయవాడలో జరుగు మహాగర్జన కార్యక్రమానికి హాజరవుతామని తెలిపారు. అప్పటికి ప్రభుత్వాలు స్పందించకపోతే దశలవారుగా పోరాటాలు కొనసాగిస్తామని ప్రభుత్వానికి హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య సిఐటియు నాయకులు జి.ప్రవీణ్ కుమార్ టి.మాల్యాద్రి, సిహెచ్ నరహరి, తుమ్మల వెంకన్న, రైతు సంఘం నాయకులు గడ్డం మాల్యాద్రి, రావి మల్యాద్రి వై.కృష్ణమోహన్, అంగన్వాడి యూనియన్ నాయకులు కే.సుభాషిని తదితరులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# సైదాపురం మైనింగ్‌లలో తనిఖీలు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా సైదాపురం మండల పరిధిలో మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు పలు మైన్‌లను తనిఖీ చేశారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న మైనింగ్‌లలో జరుగుతున్న కార్యకలాపాల తీరును పరిశీలిస్తూ మైనింగ్ హద్దులను మించి పని చేస్తున్నారా లేదా అన్న విషయాలపై అధికారులు ఆరా తీయడం జరిగింది. ఈ సందర్భంగా సైదాపురం మండలంలోని గిరి మైన్, ఒగ్గు కిష్టయ్య మైన్, ఎల్షద్ మైన్‌లను డీడీ శ్రీనివాసరావు ప్రత్యక్షంగా పరిశీలించారు. మైనింగ్ అనుమతులు, నిబంధనల అమలు, తవ్వకాల విధానం తదితర అంశాలపై అధికారులు వివరాలు సేకరించారు. తనిఖీల సమయంలో ఆయన వెంట మైనింగ్ శాఖకు చెందిన పలువురు సిబ్బంది పాల్గొన్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించినట్లు సమాచారం. జిల్లాలో అక్రమ మైనింగ్‌పై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని మైనింగ్ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# బుచ్చిలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ బుచ్చిరెడ్డిపాలెం నందు మంగళవారం హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎస్కే ఖాదర్‌వలీ విచ్చేసి హెచ్ఐవీ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపరాదని, వారిని వారి కుటుంబ సభ్యులపట్ల చిన్న చూపు లేకుండా కలుపుకోవాలని, వారి ఆరోగ్య కోసం ప్రభుత్వం ఉచితంగా మందులు ఇస్తుందని క్రమం తప్పకుండ వాడి ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపెరింటెండెంట్ డాక్టర్ శారద మాట్లాడుతూ.. బుచ్చి హాస్పిటల్ నందు మెరుగైనసేవలు అందిస్తున్నామని, హెచ్ఐవీ వ్యాధిగ్రస్థులు ఏ సమస్య ఉన్న తమను సంప్రదించాలని తెలిపారు. తరువాత హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు పోషక ఆహారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది, ఎస్‌పీఓ బాబు, చైల్డ్ ఫండ్ పో శ్రీనివాస్, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జడ్పీలో 17 మందికి పదోన్నతులు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో 17 మంది ఆఫీసు సబార్డినేట్లకు రికార్డు అసిస్టెంట్లుగా పదోన్నతి ఉత్తర్వులను మంగళవారం జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ తో కలిసి జడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎల్ శ్రీధర్‌రెడ్డి అందజేశారు. ఆఫీస్ సబార్డినేట్ నుండి రికార్డ్, ల్యాబ్, లైబ్రరీ సహాయకులుగా 17 మంది జిల్లా పరిషత్ ఉద్యోగులు పదోన్నతులు పొందారు. వారికి జెడ్పీ చైర్ పర్సన్ అరుణమ్మ పదోన్నతి ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కార్యాలయ ఉద్యోగులు పలువురు పాల్గొన్నారు.

# అధిక యూరియా వాడకం వల్ల అగ్గి తెగులు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి కవిత మండల పరిధిలోని డిసిపల్లి, ఖాన్ సాహెబ్ పేట గ్రామాలలో వరి పంట పొలాలను మంగళవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ రెండు గ్రామాలలో 300 ఎకరాలలో ఆర్ఎన్ఆర్ రకము సాగు చేస్తున్నారు. ప్రస్తుతము వరి పైరు వెన్నుతీసే దశలో ఉంది ఈ పైరులో అగ్గి తెగులు గమనించారు. ఈ అగ్గి తెగులు మచ్చలు నూలేకండు ఆకారంలో ఉండి మధ్యలో తెల్ల చుక్క అనేది ఉంటుంది పెద్దది అయ్యి ఆకు ఎండిపోవడం జరుగుతుంది ఈ తెగులు పైరులో గూళ్ళు గూళ్ళుగా అల్లుకుంటుంది. ఈ తెగులు ఉన్న పొలాల్లో రైతులు నీరు తీయకూడదు మీరు రెండు అంగుళాలు ఉండే విధంగా చూడాలి. నీరు లేకపోయినట్లయితే ఈ తెగులు త్వరగా పైరుకు నాశనం చేసే విధంగా అవుతుంది. దీని నివారణకు మొదటగా ట్రై సైక్లోజోల్ – 120జీఎం ఒక ఎకరంకి, తరువాత దశలో ఐసో ప్రోథీలిన్ (ఫ్యూజి 1)-500 ఎంఎల్ ఒక ఎకరం కి పిచికారి చేయాలి. వరి పైరులో ఎక్కువ మోతాదులో యూరియా వాడకం వలన, మంచు వాతావరణం వలన ఈ తెగులు ఆశిస్తుంది. కావున దయచేసి రైతులందరూ చివరి దశలో 25 కిలోలు యూరియా, 15 కిలోలు పొటాషియం వేసుకోవాలని తెలిపారు. యూరియా వాడకం ప్రతి దఫాలో 35 కిలోలకు మించి వేయరాదు అదేవిధంగా నాటిన 15 రోజుల తర్వాత నుంచి కాంప్లెక్స్ ఎరువులను కూడా వేయరాదు. ఈ తెగులు ముఖ్యంగా ఎరువుల వాడకం వల్లనే వస్తుంది కావున రైతులు ఎరువులను మితంగా అవసరమైన మేరకు మాత్రమే వేయాలని సూచించారు. డిసిపల్లి వ్యవసాయ గ్రామ సహాయకులు దీ.ప్రవీణ్ సాయి తదితరులు ఉన్నారు.

# పీఎం కుసుమ్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పీఎం కుసుమ్ ద్వారా జిల్లాలో 101 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా నోడల్ ఆఫీసర్ చక్రపాణి పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు మండలంలోని కాటేపల్లి తమిదపాడు చాకలకొండ గ్రామాలలో పీఎం కోసం పథకం ద్వారా సోలార్ విద్యుత్ కేంద్రాలు ఏర్పాటుకు ఎంపిక చేసిన ప్రభుత్వ స్థలాలను సందర్శించారు. కాటేపల్లిలో 32ఎకరాలు, తమిదపాడులో 32 ఎకరాలు చాకలికొండలో 32 ఎకరాలు చొప్పున 96 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ మూడు సోలార్ ప్రాజెక్టుల ద్వారా 21 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం లక్ష్యమన్నారు. ఈ ప్రాజెక్టు పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని విద్యుత్ శాఖ అధికారులకు, కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పీఎం కోసం పథకం రైతులకు ఉపయోగకరమైనదిగా ఉండి వ్యవసాయరంగా అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పునరుత్పాదక శక్తి వినియోగం పెరగడం ద్వారా వ్యవసాయానికి అవసరమైన వ్యక్తి సరఫరా మరింత స్థిరంగా అందుతుందన్నారు. వ్యవసాయ పంప్ సెట్లకు పగలు సమయంలో విద్యుత్ లభించడం వలన రైతులకు సాగు పనులు సులభతరం అవుతాయన్నారు. డీజిల్ ఆధారిత పంప్ సెట్లో వినియోగం తగ్గి రైతుల సాగు ఖర్చు తగ్గుతాయి అన్నారు అంతేకాకుండా కార్బన్ ఉద్గాల తగ్గడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అవుతోందని అన్నారు ప్రభుత్వ భూములు, వినియోగంలో లేని భూములను సోలార్ ప్రాజెక్టులకు వినియోగించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, అలాగే రైతుల ఆదాయం పెరగడంతోపాటు రాష్ట్రం పచ్చ విద్యుత్ వైపు మరింత ముందడుగు వేయగలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం భాను నాయక్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునేంద్ర ఎగ్జిక్యూటివ్ కమర్షియల్ అధికారి కృష్ణమోహన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగూర్ వలి, ప్రతిమ ఇంజనీరింగ్ వర్క్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సింహ గర్జన విజయవంతం

- నెల్లూరు జిల్లా ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు
- బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నిన్నటి రోజున జరిగిన బీసీ సింహ గర్జనను విజయవంతం చేసిన నెల్లూరు జిల్లా అన్ని వర్గాల ప్రజలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీస్ వర్గాలు వారికి, బోడే రామచంద్ర యాదవ్ పిలుపుమేరకు వేలాదిగా తరలివచ్చిన జిల్లా ప్రజలకు ముఖ్యంగా యువతకు మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలని బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ అన్నారు. గుంటూరు నాగార్జున యూనివర్సిటీ క్యాంపస్ ఎదురుగా జరిగిన బీసీ సింహగర్జన కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ.. బిసి బిడ్డలు విద్యార్థి దశ నుంచే వంచనకు గురవుతున్నారని కేవలం 40రూపాయలు మాత్రమే వారికి మెస్ ఛార్జీలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని దీనివల్ల బీసీ బిడ్డలు పౌష్టిక ఆహారం లోపించి అనారోగ్యం పాలై శారీరక దృఢత్వం కోల్పోతున్నారు. కాలేజీ దశ నుంచి మొత్తం పదార్థాలకు అలవాటు పడి బీసీ బిడ్డల జీవితాలు పూర్తిగా నాశనం అవుతున్నాయి దీని మీద రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకుని మత్తు పదార్థాలు నివారించి బీసీ బిడ్డల భవిష్యత్తు పాడుకోకుండా చూడాలని ఆయన అన్నారు. మరి ముఖ్యంగా నిన్న జరిగిన ఐదు డిమాండ్ల ప్రధాన అంశాలు బీసీ రక్షణ చట్టం, బీసీ జన గణన, స్థానిక సంస్థలు 44శాతం రిజర్వేషన్, రాజధాని ప్రాంతంలో వెయ్యి ఎకరాల భూములు మరియు బీసీ కార్పొరేషన్ నిధుల కేటాయించాలని ప్రభుత్వం ఆ దిశగా నిర్ణయాలు చేయకపోతే ఏప్రిల్ 11వ తేదీ విజయవాడ కేంద్రంగా మా జాతీయ అధ్యక్షులు ఆమర నిరాహార దీక్షకు కూర్చుంటానని బీసీ సింహ గర్జన సభలో ప్రకటన చేసినారు. రామచంద్ర యాదవ్ పిలుపుమేరకు రాష్ట్రంలో ఉండే బీసీ లందరూ ఆయన నిర్వహించే కార్యక్రమాలకు అన్ని వర్గాలు వారు పూర్తి మద్దతు తెలుపుతున్నారు. ప్రభుత్వం ఇకనైనా బీసీలను ఓటు బ్యాంకుగా కాకుండా రాజ్యాంగపరంగా బీసీలకు వచ్చే ప్రతి ఒక్క హక్కును నెరవేర్చాలని బాలాజీ అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమ గోపాల్, రాష్ట్ర యూత్ కో కన్వీనర్ లీలా కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం పడమటి నాయుడుపల్లి గ్రామ పంచాయతీలో విద్యుత్ స్తంభం ప్రమాదభరితంగా ఒరిగి తీగలు వేలాడుతు మృత్యుపాశాల్లా దర్శినమిస్తున్నాయి. గ్రామంలోని ఎగువూరులో నిత్యం రైతులు పంట పొలాలకు వెళ్లే దారిలో ఉన్న విద్యుత్ స్తంభం ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.ఏ క్షణంలో ఎలాంటి ముప్పు వాటిల్లుతుందో తెలియని పరిస్థితి. అయినా సంబంధిత శాఖ అధికారులకు చీమకుట్టినట్లయినా లేదు. పొలాలకు వెళ్లే రైతులతో పాటు పిల్లలు నిత్యం తిరిగే వీధిలో ఇలా ప్రమాదకరంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. 40 ఏళ్ల క్రితం వేసిన పాత స్తంభాలు శిథిలావస్థకు చేరి పక్కకు ఒరిగి పడిపోయే స్థితిలో ఉన్నప్పటికీ గ్రామ పంచాయతీ, ఏఈ సహా విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇచ్చినప్పటికీ వారు స్పందించడం లేదని పేర్కొన్నారు. విద్యుత్ స్తంభం ఒరిగి ప్రమాదకరంగా మారి ఎప్పుడు కిందపడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రజలు తిరిగే సమయంలో స్తంభం కిందపడి ప్రమాదం తలెత్తితే బాధ్యులు ఎవరని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## 207 మందికి ఉచిత వైద్యం, మందులు పంపిణీ

- అదానీ ఫౌండేషన్, ఏకేపీఎల్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదానీ ఫౌండేషన్, ఏకేపీఎల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 207 మందికి ఉచితంగా వైద్యం చేసి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహణ జరిగింది. మండల కేంద్రంలోని మధుర నగర్, ఆదాల నగర్, సింహాద్రి నగర్, రామలింగాపురం, ఓం నగర్, బోడి స్వామి కండ్రిగ, సివిఆర్ నగర్, నక్కల మిట్ట గ్రామాలకు చెందిన గ్రామస్తులకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు చేశారు. ఏకేపీఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ ఆదేశాల మేరకు వైద్య శిబిరం జరిగింది. నెల్లూరు అపోలో హాస్పిటల్‌కి చెందిన చర్మవ్యాధి నిపుణులు సూర్య, కార్డియాలజిస్ట్ విద్యాశరన్ రెడ్డి, ఫౌండేషన్ వైద్యులు సుహర్షన్ సంయుక్తంగా ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి 'సాప్ లీగ్' సైక్లింగ్ పోటీలు, ఎంపికలు



**నెల్లూరు/బారకాసు, మేజర్‌న్యూస్ :** సాప్ లీగ్-2026లో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సాప్) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి 'సాప్ లీగ్' సైక్లింగ్ క్రీడా పోటీలు, ఎంపికలు తేదీ 24.02.2026 మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలను ఇన్‌చార్జ్ జిల్లా క్రీడాధికారి ఎస్.జాసిం ప్రారంభించారు. ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి 29 మంది సైక్లింగ్ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలను అండర్-18 వయస్సు విభాగంలో బాలబాలికలకు నిర్వహించారు. ఈ జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను 28.02.2026 నుండి 01.03.2026 వరకు ఎన్‌టీఆర్ జిల్లా నందు జరగబోయే రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక చేయనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్యార్థులు, క్రీడాశాఖ సిబ్బంది, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు, సోలార్ విద్యుత్‌పై అవగాహన పెంచాలి

## డిస్కమ్ నోడల్ ఆఫీసర్ జి.చక్రపాణి



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నెల్లూరు జిల్లా పరిధిలో ఉన్న ప్రజలు వినియోగదారులకు సోలార్ విద్యుత్, స్మార్ట్ మీటర్ల యొక్క ఆవశ్యకతను వివరిస్తూ వారిలో అవగాహన పెంపొందించే దిశగా అధికారులు సిబ్బంది చర్యలు తీసుకోవాలని డిస్కం జిల్లా నోడల్ ఆఫీసర్ జి చక్రపాణి సూచించారు. మంగళవారం సాయంత్రం స్థానిక దర్గామిట్ట వద్దనున్న విద్యుత్ భవన్లో జిల్లాలోని విద్యుత్ శాఖ ట్రేడ్ యూనియన్లతోపాటు అసోసియేషన్ల నాయకులతో.సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ.. ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశాల మేరకు జిల్లాలోని విద్యుత్ అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా స్మార్ట్ మీటర్లు బిగించుకోవాలని సూచించారు. స్మార్ట్ మీటర్ల అమలు, వాటి ప్రయోజనాలు, అలాగే సోలార్ విద్యుత్ వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించడమే ఈ సమావేశం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లపై ఎలాంటి అపోహలు అవసరం లేదని, అవి ఖచ్చితమైన, నమ్మదగిన రీడింగ్స్‌ను అందిస్తాయని తెలిపారు. స్మార్ట్ మీటర్లపై ఉన్న సందేహాలను సంబంధిత అధికారులు పూర్తిగా నివృత్తి చేస్తారని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది ముందుగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. 'పీఎం సూర్య ఘర్' పథకం ద్వారా సోలార్ విద్యుత్‌ను విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి అధికారి, సిబ్బంది తమ ఇళ్లలో సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకొని, యూనియన్ సభ్యులు, బంధువులు, స్నేహితులకు కూడా సోలార్ విద్యుత్ ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని యూనియన్, అసోసియేషన్ నాయకులను కోరారు. స్మార్ట్ మీటర్లు, సోలార్ విద్యుత్‌పై సమాజంలో సానుకూల అవగాహన పెంపొందించడంలో ట్రేడ్ యూనియన్లు కీలక పాత్ర పోషించాలని చైర్మన్ ప్రత్యేకంగా సూచించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ ట్రేడ్ యూనియన్లు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో ఘనంగా ముగిసిన ఐఎస్ఓ తనిఖీలు



## ఐదు అంతర్జాతీయ సర్టిఫికేషన్లకు అర్హత

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో రెండు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ ఐఎస్ఓ తనిఖీలు విజయవంతంగా ముగిశాయి. విద్యా, వసతి, పరిపాలనా విభాగాలను నిపుణుల బృందం సమగ్రంగా పరిశీలించింది. రెండో రోజు తనిఖీల్లో భాగంగా పినాకిని పురుషుల వసతి గృహం, కైవల్లే మహిళల వసతి గృహాలను సందర్శించి భోజన సౌకర్యాలు, తాగునీటి శుద్ధత, గదుల పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ, హాజరు పట్టికలు, ఫిర్యాదుల పరిష్కార విధానం సంతృప్తికరంగా ఉన్నట్లు పేర్కొన్నారు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, కెమిస్ట్రీ, సోషల్ వర్క్, ఫిజిక్స్ విభాగాల్లో బోధనా విధానాలు, పాఠ్య ప్రణాళికలు, ప్రయోగశాల సదుపాయాలు, విద్యార్థుల మూల్యాంకన విధానం, పరిశోధన రికార్డులను సమీక్షించారు. విద్యా నాణ్యత పరిరక్షణలో విశ్వవిద్యాలయం కట్టుబాటును నిపుణులు ప్రశంసించారు. ఎస్టాబ్లిష్మెంట్, ఫైనాన్స్, పర్చేజ్, అకాడమిక్ సెక్షన్, ఎన్ఎస్ఎస్, ఐక్యూ ఏసి తదితర విభాగాల్లో పరిపాలనా పారదర్శకత ఐఎస్ఓ ప్రమాణాలకు అనుగుణంగా ఉందని తెలిపారు.తనిఖీల అనంతరం జరిగిన ముగింపు సమావేశంలో హెచ్ వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు ప్రాథమిక నివేదికను సమర్పించారు. విశ్వవిద్యాలయం పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలు, పరిపాలనా పారదర్శకత, పర్యావరణ-శక్తి నిర్వహణ విధానాల ఆధారంగా వర్సిటీకి ఐదు అంతర్జాతీయ ఐఎస్ఓ సర్టిఫికేషన్లు ప్రదానం చేయాలని నిర్ణయించారు. మేనేజింగ్ డైరెక్టర్ శివయ్య అలపాటి, రిటైర్డ్ జిల్లా జడ్జి టి.సుందర్ రామయ్య తదితరులు అభివృద్ధికి కొన్ని సూచనలు చేశారు. సూచించిన మార్పులను త్వరలో అమలు చేస్తామని వర్సిటీ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ విజయ, ఐక్యూ ఏసి డైరెక్టర్ ఆచార్య అందే ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు డా. ఎం.హుస్సేనయ్య, డా. సి.హెచ్. వెంకటరాయులు తదితరులు పాల్గొన్నారు. సారాంశంగా, ఐఎస్ఓ తనిఖీల్లో విజయవంతంగా నిలిచి ఐదు సర్టిఫికేషన్లకు అర్హత సాధించడం వర్సిటీకి ప్రతిష్టాత్మక ఘట్టంగా నిలిచింది.

# ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం స్థానిక మద్దూరుపాడులో అమృత వాటర్ ప్లాంట్ యజమాని మరియు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు మోహన్ రావు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీఈసీ సభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. అక్కడ జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని, వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు గోసాల గోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ పులి రజిని దంపతులు గుడ్లూరు మాల్యాద్రి, వేగురు పుల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా ఏపిజెఏసి సెక్రటరిజనరల్‌గా అల్లంపాటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరుకు చెందిన జిల్లా ఏపిటిఎఫ్ అధ్యక్షుడు అల్లంపాటి సురేంద్రరెడ్డి జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరిజనరల్‌గా ఎన్నికకానున్నారు. ఈమేరకు ఎంపికపూర్తయిందని, మార్చి 1వ తేదీ లాంఛనంగా నెల్లూరులోని ఏపి ఎన్జీవో భవన్‌లో బాధ్యతలు స్వీకరిస్తారని చెబుతు న్నారు. జిల్లా స్తాయిలో ఏపిటిఎఫ్ అధ్యక్షులుగా ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సమైస్యల పరిష్కారం, కోర్కెల సాధనకోసం అనేక ఉద్యమాలను అత్యంత పటిష్టంగా నిర్వహించిన సురేంద్రరెడ్డి పోరాటపటిమ గల నాయకుడుగా పేరుగాంచారు. ఆత్మకూరులో ఏపిటిఎఫ్‌ను స్వల్పసభ్యుల తో ఆరంభించి అత్యంత బలోపేతం చేసి జిల్లాస్థాయిలో బలోపేతం చేసి పెద్దయూనియన్‌గా తీర్చిదిద్దారు. ఆయన నాయకత్వంలో అనేక పోరాటాలకు ఊపిరిపోశారు. తాజాగా జెఏసి సెక్రటరిజనరల్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, డిమాండ్ల సాధనకు ఆయన ఇదేమాదిరిగా సమర్ధవంతంగా పోరాటాలు చేయగలరని పలువురు భావిస్తున్నారు. ఆయన జిల్లా స్థాయిలో జేఏసి సెక్రటరిజనరల్‌గా ఎంపికకానున్న సురేంద్రరెడ్డిని పలువురు ఏపిటిఎఫ్ నాయకులు, ఇతర ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాల ప్రతినిధులు, నాయకులు అభినందనలు తెలిపారు. విధులపట్ల అత్యంత చిత్తశుద్ధి కలిగిన సురేంద్రరెడ్డి నాయకత్వంపట్ల అత్యంత సమర్ధత కలిగినవారని వారంతా కొనియాడారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరిక్షలు.. 949మంది హాజరు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని 3కేంద్రాల్లో మంగళవారం ద్వితియఇంటర్మీడియట్ పరిక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. మొత్తం 981 మందికి గాను 949మంది పరిక్షకు హాజరుకాగా 32 మంది గైర్హాజరయ్యారు. ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ఏర్పాటుచేసిన పరిక్షా కేంద్రంలో జనరల్ విద్యార్థులు 296మందికిగాను 288 మంది హాజరుకాగా, 8మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ విద్యార్థులు 126మందికిగాను 119మంది హాజరుకాగా 7మంది గైర్హాజరయ్యారు. ఈసెంటర్‌లో ఛీఫ్‌సూపర్నెంట్‌గా కె.వాణిశ్రీ, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా కె.పెంచలయ్య వ్యవహరించారు. ప్రియదర్శిని కాలేజి సెంటర్ లో 244మందికిగాను 237మంది హాజరుకాగా 10 మంది గైర్హాజరయ్యారు. చీఫ్ సూపర్నెంట్‌గా ఎం.శివ ప్రవీణ, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా డి.భానుమిత్రలు వ్యవహరించారు. బిఎస్ఆర్ జూనియర్‌కాలేజి సెంటర్‌లో 315మందికిగాను 305మంది హాజరుకాగా 10మంది గైర్హాజరయ్యారు. చీఫ్ సూపర్నెంట్‌గా బి.హను మంతు



రాజు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా ఐ.శిరీషాలు వ్యవహరించారు. పరిక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్ఐ షేక్ జిలానీ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అంగన్‌వాడీలను నిర్లక్ష్యం చేయడం విచారకరం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీలను నిర్లక్ష్యం చేయడం అత్యంత విచారకరమని, పోరాటాలు చేస్తున్నా స్పందించకపోతుండడం బాధాకరమని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. డిమాండ్ల సాదనకోసం సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రకమిటీ పిలుపుమేరకు సోమవారం ఆత్మకూరులోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు సామూహికంగా రిలేనిరాహారదీక్షలను నిర్వహించగా రెండవరోజైన మంగళవారం అంగన్‌వాడీ సహాకులు రిలేదీక్షల్లో పాల్గొన్నారు. శిబిరంలో సిఐటియు జిల్లా నాయకుడు కొండమూరు హజరత్తయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్‌యూనియన్ ప్రధానకార్యదర్శి పి.రాధలు పాల్గొని ప్రసంగించారు. ఆత్మకూరు ప్రాజెక్టుపరిధిలోని ఆత్మకూరు అర్బన్, రూరల్, ఏఎస్‌పేట, చేజర్ల,సంగం మండలాలకు చెందిన వందలాదిమంది అంగన్‌వాడీ సహాయకులు రిలేదీక్షల్లో పాల్గొనగా నాయకులు హజరత్తయ్య, రాధ, అధ్యక్షురాలు కె.రమణమ్మలు ప్రసంగించారు. పూర్తిసమయం కేటాయించి చిన్నారులకు పూర్వప్రాథమిక విద్యను అందిస్తూ గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు కనీసవేతనాలు కూడా లభించడంలేదంటూ గతంలో అనేక పోరాటాలు చేశామని, 43రోజులపాటు నిరవధిక సమ్మెకూడా చేశామని, నాడు వైసిపి పాలకులు తూతూమంత్రపు హామీలిచ్చి సమ్మె విరమింపజేశారని, వేతనాలు పెంచలేదని, ఆనాటి సమ్మె సందర్భంగా అప్పటి ప్రతిపక్షనేతలు, నేటి పాలకులు నారాచంద్రబాబునాయుడు, నారా లోకేష్ తదితరులు అంగన్‌వాడీలకు తాము అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తామని హామీఇచ్చినా నేటికి అతీగతీ లేదని వారు పేర్కొన్నారు. దాంతో మళ్ళీ ఉద్యమం అనివార్యమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని, 26వేలరూపాయల కనీసవేతనాలివ్వాలని, మినీఅంగన్‌వాడీలను మెయిన్‌లుగా మార్చాలని, పెన్షన్ అమలుచేయాలని, గ్రాట్యుటి ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ సంక్షేమపథకాలు వర్తింపజేయాలని, రిటైర్‌మెంట్‌బెనిఫిట్ 5లక్షలరూపాయలకు పెంచాలని, అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాలు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, యాప్‌లబెడద తొలగించి ఒకే యాప్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్అండ్‌హెల్పర్స్ యూనియన్ నాయకులు పి.రాధ, కె.రమణమ్మ, విజయలక్ష్మి, కె.పద్మావతి, లక్ష్మిహజరత్తమ్మ, ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల అంగన్‌వాడీ సహాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సోలార్ విద్యుత్ విప్లవం అమలుకు శ్రీకారం

- పీఎం-కుసుమ్ ద్వారా జిల్లాలో 101 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం
- 439 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూముల సేకరణ
- వింజమూరు సెక్షన్‌లో మూడు సోలార్ సైట్ల పరిశీలన
- పనులు వెంటనే ప్రారంభించాలి
- రైతులకు పగటి పూట విద్యుత్
- సోలార్ శక్తితో గ్రామీణ అభివృద్ధి
- నెల్లూరు జిల్లా నోడల్ ఆఫీసర్ చక్రపాణి



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నెల్లూరు జిల్లాలోని అన్ని గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ విప్లవం కార్యాచరణ అమలుకు తిరుపతి కార్పొరేట్ కార్యాలయ జనరల్ మేనేజర్, నెల్లూరు జిల్లా నోడల్ ఆఫీసర్ చక్రపాణి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరు జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీరు కే.రాఘవేంద్రంతో కలిసి జిల్లాలో విస్తృతంగా పర్యటింటించిన నోడల్ ఆఫీసర్ చక్రపాణి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పీఎం-కుసుమ్ (ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఎవం ఉత్తాన్ మహాభియాన్) పథకం కింద జిల్లాలో ఏర్పాటు చేయనున్న సోలార్ విద్యుత్ ప్రాజెక్టులకు సంబంధించిన స్థలాలను ప్రత్యక్షంగా పరిశీలించామన్నారు. ఈ క్రమంలోనే ఆత్మకూరు డివిజన్ పరిధిలోని వింజమూరు సెక్షన్‌లోని కాటేపల్లి, తమ్మిడపాడు, చాకలికొండ గ్రామాలలో పీఎం-కుసుమ్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు ఎంపిక చేసిన ప్రభుత్వ స్థలాలను సందర్శించామన్నారు. కాటేపల్లిలో 32ఎకరాలు, తమ్మిడపాడులో 32ఎకరాలు, చాకలికొండలో 32ఎకరాల చొప్పున మొత్తం 96ఎకరాల ప్రభుత్వ భూమిని ఈ ప్రాజెక్టుల కోసం కేటాయించడం జరిగిందన్నారు. ఈ భూములకు సంబంధించిన అన్ని అనుమతులను జిల్లా కలెక్టర్ ద్వారా ఇప్పటికే పొందడం జరిగిందని, అలాగే భూమికి సంబంధించిన హక్కులను విద్యుత్ శాఖకు కలెక్టర్ అధికారికంగా అప్పగించినట్లు తెలిపారు. ఈ మూడు సోలార్ ప్రాజెక్టుల ద్వారా మొత్తం 21 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం లక్ష్యంగా నిర్ణయించబడిందన్నారు. ఈ ప్రాజెక్టుల పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని ఇటీవల జిల్లా కలెక్టర్ స్వయంగా విద్యుత్ శాఖ అధికారులతోపాటు కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వింజమూరు సెక్షన్ పరిధిలోని మూడు సోలార్ ప్రాజెక్ట్ స్థలాలను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈరోజు కాంట్రాక్టర్లను కూడా పిలిపించి, పనులను వెంటనే ప్రారంభించాలని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించినట్లు తెలియజేశారు. పీఎం-కుసుమ్ పథకం రైతులకు ఎంతో ఉపయోగకరమైనదిగా ఉండి, వ్యవసాయ రంగ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పునరుత్పాదక శక్తి వినియోగం పెరగడం ద్వారా వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా అందుతుందని, వ్యవసాయ పంపుసెట్లకు పగలు సమయంలో విద్యుత్ లభించడం వల్ల రైతులకు సాగు పనులు సులభతరం అవుతాయన్నారు. డీజిల్ ఆధారిత పంపుసెట్ల వినియోగం తగ్గడం తోపాటు రైతుల సాగు ఖర్చులు తగ్గుతాయన్నారు. కార్బన్ ఉద్గారాలు తగ్గడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుంది. ప్రభుత్వ భూములు, వినియోగం లేని భూములను సోలార్ ప్రాజెక్టులకు వినియోగించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. అలాగే రైతుల ఆదాయం పెరగడంతోపాటు, రాష్ట్రం పచ్చ విద్యుత్ వైపు మరింత ముందడుగు వేయగలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎం.భానునాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మునీంద్ర, కృష్ణమోహన్, అసిస్టెంట్ ఇంజనీరు నాగూర్‌వల్లి తదితరులతోపాటు ప్రతిమ ఇంజనీరింగ్ వర్క్స్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల కోర్టు విధులు బహిష్కరణ

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** కర్నూల్ న్యాయవాది పవన్ కుమార్ పై కర్నూలు సీఐ జరిపిన దాడిని ఖండిస్తూ నెల్లూరు న్యాయవాదులు మంగళ వారం కోర్టు విధులను బహిష్కరించారు. న్యాయవాదులు విధులకు హాజరు కాకపోవడంతో నగరంలోని వివిధ కోర్టులలో విచారణలు జరగక కేసులు వాయిదా పడ్డాయి. నెల్లూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పులిమి అయ్యప్పరెడ్డి, సెక్రెటరీ నాగరాజు విధులు బహిష్కరణ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కమ్మనపల్లి ఆదర్శ పాఠశాల యందు జాతీయ నులిపురుగు నిర్మూలన కార్యక్రమాన్ని డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో జరిగినది. సందర్భంగా డాక్టర్ పద్మావతి ఆల్బెండెజోల్ మాత్రలు విద్యార్థులకు వేయడం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించ కుండా చేతులు సరిగాశుభ్రం చేసుకోకుండా ఉన్నయెడల అనేమియా వస్తుందని, పరిశుభ్రతను పాటించడం వలన అనీమియా రాకుండా నివారించ వచ్చునని మంచి పోషకారం తినాలని బాల్యవివాహాలు చేసుకోరాదని, అలాచేసుకున్నా యడల అనేక శారీరక మానసిక రుగ్మతలతో ఇబ్బంది పడవలసి వస్తుందని వివరించడం జరిగింది. ఆరోగ్యాధికారి సాయిదివ్య మాట్లాడుతూ చక్కగా ఆటలు ఆడుతూ యోగ మెడిటేషన్ వంటివి చేయాలని, ఇలాచేయడం వలన చదువు మీద శ్రద్ద కలిగి,ఆరోగ్యంగా ఉంటారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సు రాధకుమారి ఆశ సుమిత్ర ఉపాద్యాయులు విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో రక్తదాన శిబిరం

**గూడూరు, మేజర్‌న్యూస్ :** వల్లిపేడు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఎంవి రావు ఫౌండేషన్ ఆద్వర్యంలో రక్తదాన శిబిరాన్ని పిహెచ్‌సి వైద్యధికారి డాక్టర్ డినేష్ ప్రారంభించారు. ఎంవి రావు ఫౌండేషన్ 18 వ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం ఉదయం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది గ్రామ యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ మాట్లాడుతూ అన్ని దానాల్లో రక్తదానం గొప్పదని స్వచ్ఛందంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సహకారంతో సిబ్బంది, గ్రామ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. గూడూరు మెడిపల్స్ ఆధ్వర్యంలో రక్తదాతల నుంచి టెక్నీషియన్స్ సాయి, అశోక్‌లు రక్తాన్ని సేకరించారు. ఇదే సమంలో గత వారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో దృష్టి సమస్య గుర్తించిన వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.మధుకర్. ఎస్ఎంసి చైర్మన్ బి.మురళి, తెలుగుదేశం నాయకులు నందకుమార్, ఎంవి రావు ఫౌండేషన్ కార్యదర్శి ఎం.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థులు యువకులు పి హెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద మనసు చాటుకున్న చిన్న ఉద్యోగులు

- పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేత

చిట్టమూరు మేజర్ న్యూస్ చిట్టమూరు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బల్లి సతీష్‌బాబు, మండలంలోని మల్లాం కోటి గుంట పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు జ్ఞానం పద్మజలు పెద్ద మనస్సు చాటుకున్నారు.విద్యలో రాణిస్తున్న పేద విద్యార్థులకు తమ వంతుగా చేయూత అందించి సామాజిక సేవా దృక్పథం కలిగిన ఉద్యో గులుగా ప్రశంసలందుకున్నారు.చేస్తున్నది చిన్న ఉద్యోగమైన సాయపడా లన్న ఉన్నత ఆశయంతో విద్యలో రాణిస్తున్న పేద విద్యార్థినులకు స్వయంగా తమ చేతులు మీదుగా ఆర్థిక సాయమందిచి ఆదర్శంగా నిలిచారు.టిఎంఆర్ ప్రిన్సిపల్ షేక్ రహంతుల్లా వారధిగా స్థానిక కళాశాలలో సీనియర్ ఇంటర్ చదువుతున్న ఎ సౌమ్య,పి వెంకటలక్ష్మి ఇద్దరు విద్యార్థులకు మంగళవారం చెరో ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఎందరో ఉన్నా పేద విద్యార్థులకు సహాయ పడిన చిరుద్యోగుల ఆదర్శం అంతటా చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమంలో టిఎంఆర్ మేనేజర్ ఆశ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు గురుప్రసాద్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ

**నగరి, మేజర్‌న్యూస్ :** నగరి నియోజకవర్గం గ్రామీణ రోడ్లు నిర్మాణం కు నిధులు మంజూరులో ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ప్రత్యేక కృషి విజయపురం మండలం క్షురికాపురం రోడ్డు నుండి చెంగమనాయుడు కండ్రిగ గ్రామానికి బిటి రోడ్డు నిర్మాణంకు రు. కోటి రూపాయలు నిధులు మంజూరు చేయించిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్.. శరవేగంగా రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.

# యామపురికి దారి.. 565 జాతీయ రహదారి

## నిత్యం ప్రమాదాలు.. పర్యవేక్షణ కరువు




**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** ప్రకాశం జిల్లా నుండి నెల్లూరు జిల్లాను కలుపుకొని తిరుపతి జిల్లా ఏర్పేడు వరకూ నిర్మించిన 565జాతీయ రహదారి యమపురికి రహదారి లా మారిపోయింది. అతి తక్కువ కాలంలో అత్యధిక ప్రమాధాలు జరిగిన రహదారిలా గుర్తింపు పొందింది. గ్రామీణ ప్రాంతాలు కావటం వలన జాతీయ రహదారి నిబంధనలు తెలియక అవగాహన లోపం తో ప్రమాదాల బారిన పడే వారు కొందరైతే అధిక వేగంతో వెళుతూ గేదెలను ఢీ కొట్టి ప్రమాదాల బారిన పడేవారు మరికొందరు. ఇదిలా ఉండగా మద్యం మత్తులో ప్రమాదాలను కొని తెచ్చుకునేవారు మరికొందరు. ఇవన్నీ ఒక కారణమైతే నాశరకంగా నిర్మించడం వల్ల రోడ్డు కుంగిపోయి వేగంతో వచ్చే బండ్లు బ్యాలెన్స్ తప్పి ప్రమాదాల పడిన పడేవారు అత్యధికంగా మారారు. జగదేవి సమీపంలో కారు లారీ ఢీకొని ఇటీవల ఏడుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. నరవాడ దుత్తలూరు, నందిపాడు ఈ ప్రాంతాలు అయితే ప్రమాదాలకు పెట్టింది పేరుగా మారాయి. వాహనదారుల దగ్గర టోల్ ఫీజులు వసూలు చేస్తున్న రహదారి మైంటైన్ పనులు నిర్వహించే గుత్తే దారులకు లక్షల రూపాయల బిల్లులు చెల్లిస్తున్నా రోడ్డుపై ఉన్న లోపాలను సరిదిద్దటంలో జాతీయ రహదారి నిర్వహణ సంస్థ పూర్తిగా విఫలమైందని ఆరోపణలు వస్తున్నాయి. రెస్ట్ ఏరియాలలో మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేకపోవడంతో దూర ప్రాంత ప్రయాణికులు పూర్తిగా ఇబ్బందులు పడుతున్నారు. ఏర్పేడు దగ్గర నుంచి పామూరు వరకు అనేక చోట్ల రోడ్డు కుంగిపోయి ఎగుడు దిగుడుగా ఉండటంతో అర్ధరాత్రి ప్రమాదాలు పూర్తిస్థాయిలో జరుగుతున్నాయని అలాంటి ప్రదేశాలను గుర్తించి తక్షణం మరమ్మత్తులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# 70 రోజుల్లో కార్పొరేషన్‌లో అనేక సంస్కరణలు

## ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** గడిచిన 70 రోజులుగా నెల్లూరు నగర కార్పొరేషన్ ఇన్‌చార్జ్ మేయర్‌గా తాను ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలోని ఆయన చాంబర్లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత 70 రోజులుగా నిరంతరం కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేశానన్నారు. నిత్యం ఒక ప్రాంతంలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు తనకు సహకరించారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. డిప్యూటీ మేయర్, సహచర కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులతో సమన్వయంతో ప్రతినిత్యం వార్డులలో పర్యటించడం, కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం అదేవిధంగా కార్పొరేషన్‌లో జరుగుతున్నటువంటి ఖర్చును ఏ విధంగా తగ్గించాలా, కార్పొరేషన్ రాబడిన ఎలా పెంచాలో ఈ రెండింటి మీద దృష్టి పెట్టామన్నారు. ఈ 70 రోజుల్లో అనేక సంస్కరణలను తీసుకొచ్చామన్నారు. 2019లో సచివాలయ సిబ్బందికి నియామకాలు ఇస్తే రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మూడు రోజులపాటు ఆన్యువల్ స్పోర్ట్ మీట్ నిర్వహించామన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్నటువంటి 54మందికి ఒక్క రూపాయి ఆశించకుండా టెక్నికల్ శాలరీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ 70రోజుల పరిపాలనలో మేయర్ ఛాంబర్‌లో ఒక్క రూపాయి కూడా ఖర్చుకాలేదన్నారు. మేయర్‌కు ఇచ్చే గౌరవ వేతనం ఒక్క రూపాయి కూడా తీసుకోలేదన్నారు. మేయర్‌కు ఇచ్చే కార్ అలవెన్సెస్ డీసెల్ ఒక్క లీటర్ కూడా వాడలేదన్నారు. ఏ నమ్మకంతో అయితే మా నాయకులు నాకు ఈ బాధ్యత అప్పగించారో సంతోషంగా నా బాధ్యతను నిర్వహించానన్నారు. మాజీ మేయర్‌కి అన్ని రకాలుగా ఆర్థికంగా, వెనక ఉండి నడిపిస్తున్న ఆ మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ గతంలో వీళ్ళని తన నియోజకవర్గంలో అడుగు కూడా పెట్టనివ్వలేదన్నారు. ఇప్పుడు ఆ మాజీ మంత్రికి గిరిజనుల మీద అపారమైన ప్రేమలు కురుపిస్తుండడం హాస్యాస్పదం అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో పదవ తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థుల స్టడీహవర్ క్లాసెస్‌లో పిల్లలకు స్నాక్స్ లో కూడా మాజీ మేయర్ అవినీతికి పాల్పడడం జరిగిందని ఇన్చార్జ్ మేయర్ ఆరోపించారు. విద్యార్థులకు ఇచ్చే స్కూల్ కిట్లలో కూడా మాజీ మేయర్ అవినీతికి పాల్పడడం జరిగిందని, ఇలాంటి వారినా మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ప్రోత్సహిస్తున్నారని రూప్ కుమార్ యాదవ్ అన్నారు.

# వక్తిగత క్రమశిక్షణే ఉజ్వల భవిష్యత్తుకు ప్రధానమైన సోపానం

## రెండో పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.గిరిబాబు



**కావలి, మేజర్‌న్యూస్ :** వ్యక్తిగత క్రమశిక్షణ కలిగి ఉండటం అనేది ఉజ్వల భవిష్యత్‌కు, జీవితంలో అత్యున్నత స్థానాలను పొందడానికి ఒక ప్రధానమైన మార్గం అని కావలి కావలి రెండవ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.గిరిబాబు పేర్కొన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న బాలికల సాంఘిక సంక్షేమ హాస్టల్ నందు, కావలి రెడ్‌క్రాస్‌తో కలసి సీఐ గిరిబాబు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రెండో పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గిరిబాబు మాట్లాడుతూ.. బాలికల స్వీయ రక్షణ, సెల్ ఫోన్ అనర్థాలు, గంజాయి, డ్రగ్స్ వల్ల అనర్థాలు, ట్రాఫిక్ రూల్స్ అవగాహన తదితర అంశాల గురించి సోదాహరణంగా, క్షుణ్ణంగా విద్యార్థినులకు వివరించారు. రెండవ పట్టణ సిబ్బంది కుమారి సాయి విద్యార్థినులకు గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి, కెరీర్ గైడెన్స్ మొదలగు అంశాలను గురించి అవగాహనకల్పించారు. పీ4 అధికారి సత్యా నందం మాట్లాడుతూ.. ఆర్డీఓ ఆధ్వర్యంలో కల్పించే చక్కని వసతులను అందిపుచ్చుకుని, చక్కగా చదివి మంచి భవిష్యత్ పొందాలని అకాంక్షించారు. రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ కే.హరి నారపరెడ్డి మాట్లాడుతూ.. ఆర్డీఓ ఎం.సన్నీ వంశీకృష్ణ ఆధ్వర్యంలో, కావలి రెడ్‌క్రాస్ హాస్టల్ దత్తత తీసుకొని దాతల సహాయంతో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ హాస్టల్ కమిటీ సభ్యులు, ఎస్.స్వర్ణ లత, బోరెడ్డి రజని, హాస్టల్ వార్డెన్లు డి.ప్రసూన, టి.సునీత, ఓ.మంజుల, ట్యూషన్ టీచర్స్,హాస్టల్ సిబ్బంది, స్టూడెంట్స్ పాల్గొన్నారు. అనంతరం రెడ్‌క్రాస్ వారి ఆధ్వర్యంలో ఎగ్జామ్స్ రాయబోతున్న పదవతరగతి, ఇంటర్మీడియట్ హాస్టల్ విద్యార్థినులకు జామెట్రీ బాక్సులు, స్కేల్స్, పెన్స్ మొదలగు స్టేషనరీ పంపిణీ చేశారు.

## ఎస్ఈఐఎల్ ఎనర్జీ సీఈఓకు జాతీయ స్థాయి అవార్డు




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జన్మే జయ మహాపాత్రకు నాయకత్వ గౌరవం (జాతీయస్థాయి డిస్టింగ్విష్డ్ లీడర్ షిప్ అవార్డు) లభించింది. మంగళవారం ప్రాజెక్టు యాజమాన్యం అవార్డు విషయాన్ని మీడియాకు తెలియపరిచింది. టైమ్స్ ఫౌండేషన్, టైమ్స్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో న్యూఢిల్లీ లో నిర్వహించిన కీలకమైన జాతీయ సిఎస్ఆర్ సమ్మిట్ 2026 కార్యక్రమంలో అవార్డును సీఈఓ అందుకున్నారు. సామాజిక ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో విశేషంగా సేవలు అందించినందుకు అరుదైన పురస్కారాన్ని ఆయన తీసుకోవడం పట్ల ప్రాజెక్ట్ యాజమాన్యం సంతోషాన్ని వ్యక్తం చేసింది. జాతీయస్థాయి కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్, భారతీయ సిఎస్ఆర్ రంగ ప్రముఖుల్లో ముఖ్యుడైన విశ్రాంత ఐఏఎస్ భాస్కర్ చటర్జీ సమక్షంలో నాయకత్వ గౌరవం అవార్డును టైమ్స్ ఫౌండేషన్, టైమ్స్ ఆఫ్ ఇండియా అందజేసింది. అవార్డు పొందిన సందర్భంగా ప్రాజెక్టు సీఈఓ సభా వేదికపై మాట్లాడారు. సీఎస్ఆర్ రంగంలో ప్రతిష్టాత్మకమైన అవార్డు తీసుకోవడంలో ప్రాజెక్టు సహచర అధికారుల బృందం యొక్క నిరంతర కృషి ఎంతో ఉందన్నారు. ప్రాజెక్టు ద్వారా సిఎస్ఆర్ కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కువగా చేశామని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలో 10లక్షల పైగా ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొచ్చామని ఆయన వెల్లడించారు.

## నూతన భవనాలకు అనుమతి తప్పనిసరి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ నగర పర్యటనలో భాగంగా మంగళవారం స్థానిక వావిలేటిపాడు, ధనలక్ష్మిపురం ప్రాంతాలలో వివిధ విభాగాల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ల పరిధిలోని వివిధ భవనాలకు సంబంధించి అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేశారు. భవనాలకు కొలతలు వేసి సరిపోల్చారు. ఖాళీ స్థలాలలో నోటీసు బోర్డులను నాటించాలని, తప్పనిసరిగా ఖాళీ స్థలం పన్నులు వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. నూతన భవనాలకు పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు తప్పనిసరిగా ఉండేలా నిరంతరం పర్యవేక్షిస్తూ, బిపిఎస్ పథకంపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం రెవెన్యూ విభాగం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా కాత్యాయని వ్రతం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్ట లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు మంగళవారం శ్రీ అమ్మవారికి అనివెట్టి మండపం నందు ప్రత్యేకంగా ప్రత్యేకపూల అలంకారం చేసి కాత్యాయని వ్రతము చేయుట జరిగింది. ఈ వ్రతము చేయుట వలన వధూవరులకు జాతక రీత్యా కుజదోషం, కాల సర్పదోషాలు అన్నియు తొలగిపోయి ఉత్తమమైన వివాహము జరగును అని పండితులు తెలిపారు. ఈ వ్రతంను ఆచరించిన యెడల ఉత్తమమైన ఫలితాలు లభించును. పై కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీవార్ల తీర్థప్రసాదములు స్వీకరించుట జరిగింది. పై కార్యక్రమాలన్నీ ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి, ఆలయ ఛైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షణలో జరిగాయి.